జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 13-11-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 162 పేజీలు: 8 వెల: రూ.7

## వ్యవసాయ మార్కెట్ కమిటీలో..
# కలెక్షన్ కింగ్



**శ్రీకాకుళం క్రైం, నవంబర్12 (వార్త):** ఉద్యోగంలో చేరడం మొదలు ఆది నుంచీ అన్నీ వివాదాస్పదాలే. ఆయన అంచెలంచెలుగా పదోన్నతి పొంది కూడు పెడుతున్న శాఖకే కన్నం వేస్తున్నారు. జిల్లాలో రెండు వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో చక్రం తిపుతున్నాడు. సొంత కారునే బేరసారాలకి వినియోగిస్తున్నాడు. తోటి సిబ్బంది చెప్పింది వింటే సరే.. లేదంటే డెప్యుటేషన్ మీద పోవాల్సిందే. తపరే అనుకూలంగా ఉన్న ఉద్యోగులతో మరీ దందా చేయిస్తూ వ్యవసాయ మార్కెట్ కమిటీలో కలెక్షన్ కింగ్‌గా అవతారమెత్తాడు. ఇదంతా అవినీతి కేసులో కూరుకు పోయిన మరో వ్యక్తి దర్శకత్వంలో ఈ దందా సాగుతోంది. ప్రస్తుతం ధాన్యం సీజన్ ఈ మూడు నెలలు మార్కెట్ కమిటీలో కొందరు ఉద్యోగులకు కాసులు పంట పండుతుంది. ఆ కాసులకు రెక్కలు ఈ చిరుద్యోగి రూపంలో వచ్చి పైకి పోతున్నాయనే బాధ ఇతర సిబ్బందిలో ఉంది. ఓ సామాజిక వర్గం సహకారంతో తన దందాకి అడ్డు చెప్పే వాడే లేడు అనే మదంతో విర్రవీగి కలెక్షన్స్‌లకు పాల్పడుతున్నాడు. ఇంకో విషయం ఏమిటంటే ఈ కింగ్‌కి రసీదులు రాసే అలవాటు లేదు. షాడో ఉద్యోగి సహకారంతో రసీదులు రాయిస్తూ ఉంటాడు. పలాసలోను తన అనుచరుడితో దందా చేస్తూ కాసులు కూడబెట్టుకుంటున్నాడు. తనకు అధికార, ప్రతిపక్షాలకు చెందిన రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు, కమిటీ సభ్యుల అండదండలు ఉన్నాయని, వారికి కూడా వాటాలు వెళుతున్నాయని, తనను ఎవరూ ఏమీ చేయలేరన్న ధీమాతో వ్యవహరిస్తున్నాడు. ఆయన వ్యవహారశైలిపై తోటి సిబ్బంది సైతం గుస్సాగా ఉన్నారు.

* ఆయన మాటే వేదం
* ఎవరైనా వినకుంటే డెప్యుటేషన్
* ఇతర ప్రాంతాల్లో ఉన్న అనుకూల వ్యక్తులకి పోస్టింగ్
* చక్రం తిప్పుతున్న చిరుద్యోగి
* అవినీతి కేసులో కూరుకున్న వ్యక్తి దర్శకత్వం
* సొంత కారులోనే బేరసారాలు
* రసీదులు నింపడానికి షాడో ఉద్యోగుల సహకారం
* పలాస, ఇచ్ఛాపురంలలో వారిద్దరూ ఆడిందే ఆట

**త్వరలో 'వార్త'లో 'కారుణ్య నియమాకాల్లో జరిగిన అవినీతి'పై మరో అంశంలో కలుద్దాం.**



ఇచ్ఛాపురం మార్కెట్ కమిటీలో..
ఇంటిదొంగ

* ఒడిశా వేరుశెనగ లారీలు పక్క దారి
* లోడుకి రూ.5వేలు కలెక్షన్
* సొంత జేబును నింపుకుంటున్న ఉద్యోగి
* పలాస మార్కెట్ కమిటీలో ఉన్న మరో ఉద్యోగి సహకారం
* పలాస వద్ద కలెక్షన్ పాయింట్
* చిరుద్యోగికి కొందరు అధికారులు, పాలకవర్గం అండదండలు
* ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న చిరుద్యోగి

ఇంటి దొంగను ఈశ్వరుడు అయిన పట్టలేడు అంటారు. అలాంటిది ఈశ్వరుడే దొంగ అయితే ఇక అంతు ఏముంది. లక్షలాది రూపాయలు ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి సొంత జేబులోకి నింపుకుంటున్న వైనం ఇచ్ఛాపురం మార్కెట్ కమిటీలో వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే జాతీయ రహదారిపై అడ్డగోలుగా దోచుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. అయితే ఏకంగా ఒక చిరుద్యోగి సహచర సిబ్బందికి మస్కా కొట్టి సొంత జేబు నింపుకుంటున్నాడు. షాహుకారు.. షాహుకారు గొడవ పడితే చింత పండు రేటు బయట పడినట్లు అయ్యింది.

శ్రీకాకుళం క్రైం, నవంబర్ 9 (వార్త):

## స్మగ్లర్ల ముఠా గుట్టురట్టు

* వన్యప్రాణులను తరలిస్తున్న అంతర్రాష్ట ముఠా
* కర్ణాటకకు చెందిన ముగ్గురు అరెస్టు
* 17కొండచిలువలు, 3తాబేళ్లు, ఒక అడవిపిల్లి స్వాధీనం
* విశాఖ జూకు తరలించిన అటవీశాఖ

**కాశీబుగ్గ, నవంబర్ 12 (వార్త):** వన్య ప్రాణులను కారులో తరలిస్తున్న అంతర్రాష్ట స్మగ్లర్ల ముఠాను కాశీబుగ్గ అటవీశాఖ అధికారులు ఇచ్ఛాపురం చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను కాశీబుగ్గ రేంజర్ మురళీకృష్ణ మీడియాకు మంగళవారం వివరించారు. తమకు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు సోమవారం రాత్రి ఇచ్ఛాపురం చెక్ పోస్టు వాహనాలు తనిఖీ చేశామన్నారు. కర్నాటకు చెందిన ముగ్గురు వ్యక్తులు కారులో వన్యప్రాణులను తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. బోనుల్లో 17కొండచిలువ పిల్లలు, 3 తాబేళ్లు, ఒక అడవి పిల్లి ఉందన్నారు. స్వాధీనం చేసుకున్న వాహనంతో పాటు వన్య ప్రాణులు, ముగ్గురు నిందితులను కాశీబుగ్గ రేంజ్ కార్యాలయానికి తీసుకు వచ్చామని తెలిపారు. ఈ ముగ్గురు స్మగ్లర్లు కర్ణాటకకు చెందిన సయాజ్, ముజాయిత్, విజయ అని చెప్పారు. వన్యప్రాణులను ఆరోగ్య పరిస్థితులను పశుసంవర్ధక శాఖ ఏడీ చంద్రశేఖర్ పరిశీలించారన్నారు. అవి ఆరోగ్యంగానే ఉన్నాయని, వాటిని విశాఖ జూకు తరలిస్తున్నామని చెప్పారు.







## గంజాయి ముఠా ఆటకట్టు

**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 12(వార్త):** ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా అడవ పంచాయతీ ఉటుక గ్రామం నుంచి గంజాయిని తరలిస్తున్న ముఠాను పట్టుకున్నామని, వారి నుంచి సుమారు 563 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ మీడియాతో మాట్లాడారు. ఒడిశా నుంచి ఆంధ్రాలోకి గంజాయిని ఓ వాహనంలో ఒడిశాకు చెందిన ముగ్గురు వ్యక్తులు మెళియాపుట్టి మీదుగా తరలిస్తున్నారు. ముందస్తు సమాచారం మేరకు మెళియాపుట్టి పోలీసులు ఆ వాహనాన్ని ఆపారు. అయితే ఆ ముఠా సభ్యులు వాహనాన్ని ఆపకుండా పరారీ అయ్యారు. వెంటనే పోలీసులు ఆ వాహనాన్ని వెంబడించారు. మార్గమధ్యలో సదరు వాహనం ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఆ తర్వాత జాడుపల్లి గ్రామం వద్ద వాహనాన్ని వదిలేసి డ్రైవర్ పరారయ్యాడు. వాహనాన్ని తనిఖీ చేయగా 16 బస్తాలలో 563.920 కేజీల గంజాయి లభ్యమైంది. కేసు దర్యాప్తులో భాగంగా సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా రాయగడ జిల్లా ,పుట్టాసింగ్ పరిధిలో పిండాగుడి గ్రామానికి చెందిన డ్రై వర్ ఆయుబ్ మాజిగా మెళియాపుట్టి పోలీసులు గుర్తించారు. అలాగే గంజాయిని సమకూర్చిన గజపతి జిల్లా శాంతి నగర్ కు చెందిన రంజిత్ బర్ధన్, దుర బర్ధన్‌తో పాటు వీరికి సహకరించిన హెూంగార్డు అభిమజ్జిని పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. ఈ గంజాయిని ఎవరికి విక్రయిస్తున్నారన్న దానిపై విచారణ జరుగుతోందన్నారు. ఒడిశాలోని గజపతి జిల్లా అడవా పంచాయతీ ఉటుక గ్రామం నుంచి పలాస జాతీయ రహదారి మీదుగా తమిళనాడుకు తరలిస్తున్నట్టు తమ దర్యాప్తులో తేలిందని ఎస్పీ తెలిపారు. ఈ గంజాయి ముఠాను పట్టుకున్న పాతపట్నం సీఐ వి.రామారావు, మెళియాపుట్టి ఎస్ఐ పి.రమేష్‌బాబు, కానిస్టేబుళ్లు జగన్నాథం, గౌరీశంకర్‌లను ఎస్పీ అభినందించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## కర్రసాములో సిక్కోలుకు పతకాలు



**శ్రీకాకుళం స్పోర్ట్స్, నవంబర్ 12 (వార్త):** గుంటూరులో ఈనెల 10న జరిగిన కర్రసాము సౌత్ జోన్ పోటీల్లో శ్రీకాకుళం జిల్లాకు చెందిన దేవస్ ఇండియన్ ట్రెడిషనల్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో కర్ర సాము టీం ఓవరాల్ చాంప్ షిఫ్ లో ద్వితీయ స్థానం దక్కించుకున్నాడు. విజేతలు బి.శ్రీ కలచ భావన శ్రీ, సాహిత్య సౌమ్య, పవన్, ధనుంజయ్, హర్ష, సునీల్, వాకముల్ల అక్షయలను శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ కో ఆర్డినేటర్ శాసపు జోగి నాయుడు అభినందించారు. మెడల్స్, ప్రశంసా పత్రాలు స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గోలీ ఉమా మహేశ్వర రావు, గోలీ సంతోష్, ఎం. మల్లిబాబులు అందజేశారు. కోచ్ బి. హర్షవర్ధన్ సహాయ కోచ్ చిన్న యాదవ్‌లను సన్మానించారు.



# ప్రభుత్వ విప్‌గా.. అశోక్

* బెందాళం సేవలకు గుర్తింపు
* కష్టానికి, విధేయతకు తగిన ప్రతిఫలం
* పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు

**ఇచ్ఛాపురం/సోంపేట, నవంబరు 12(వార్త):**
ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను విప్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. హాట్రిక్ ఎమ్మెల్యేగా గుర్తింపు పొందిన బెందాళం అశోక్‌కు కూటమి ప్రభుత్వం పట్టం కట్టింది. 2014, 2019, 2024లోనూ టీడీపీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం టీడీపీకి కంచుకోటగా మార్చేశారు. పదిసార్లు అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా.. తొమ్మిదిసార్లు టీడీపీ అభ్యర్థులే గెలుపొందారు. ఈ నియోజకవర్గానికి గౌరవం కల్పిస్తూ.. ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు అసెంబ్లీ విప్‌గా పదవిని రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. అయితే ఈసారి చంద్రబాబు కేబినెట్‌లో బెందాళం అశోక్‌కు మంత్రి పదవి వస్తుందని అందరూ భావించారు. వివిధ సమీకరణలో భాగంగా రాకుండా పోయింది. అయినా సరే నియోజకవర్గ అభివృద్ధికి, తెలుగుదేశం పార్టీకి చిత్తశుద్ధి గల నాయకుడిగా ఎటువంటి అసంతృప్తి వ్యక్తం చేయలేదు. అశోక్‌లో ఉన్న ఈ మంచి మనసును అధినేత చంద్రబాబు గుర్తించారు. అందుకే శాసనసభలో కీలకమైన విప్ పదవి కేటాయించారు. దాదాపు ఇది క్యాబినెట్ హోదాతో సమానం. హ్యాట్రిక్ విజయం సాధించిన అశోక్‌కు సరైన గుర్తింపు లభించలేదన్న బాధ ఇచ్ఛాపురం నియోజకవర్గం టీడీపీ శ్రేణుల్లో ఉండేది. కానీ అధిష్టానంతో పాటు అధినేత చంద్రబాబు అశోక్ సేవలను గుర్తించారు. విప్ పదవిని ఇచ్చి గౌరవించారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాలుగు మండలాల పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్ మాట్లాడుతూ ఇచ్ఛాపురం ఎమ్మెల్యేగా మూడుసార్లు విజయం సాధించిన బెందాళం అశోక్‌కు ప్రభుత్వ విప్ వరించడం ఆనందం కలిగించిందన్నారు. కూటమి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## కాళింగ కార్పొరేషన్‌లో.. జిల్లాకు పెద్దపీట

కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులకు ప్రాధాన్యం కల్పించారు. ఇప్పటికే కాళింగ కార్పొరేషన్ చైర్మన్‌గా నరసన్నపేట నియోజకవర్గానికి చెందిన రోణంకి కృష్ణం నాయుడును నియమించిన విషయం తెలిసిందే. ఈసారి సభ్యులుగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన తొమ్మిది మందికి అవకాశం లభించింది. టీడీపీ నుంచి అన్నెపు భువనేశ్వరరావు (ఎచ్చెర్ల), బగాది శేషగిరిరావు (టెక్కలి), బర్ల చినబాబు (ఇచ్ఛాపురం), బవన్ దుర్యోధన్ (పలాస), చౌదరి నారాయణమూర్తి (ఎచ్చెర్ల), తమ్మినేని చంద్రశేఖర్ (ఆమదాలవలస), లోళ్ల రాజేష్ (ఇచ్ఛాపురం), జనసేన నుంచి పేడాడ రామ్మోహన్‌రావు (ఆమదాలవలస), బీజేపీ నుంచి అట్టాడ రవిబాబ్జీ (శ్రీకాకుళం) నియమించారు. అలాగే అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లుగా పలాస మండలం గురుదాసుపురానికి చెందిన టీడీపీ మండల అధ్యక్షుడు కుత్తుమ లక్ష్మణరావు, వజ్రపుకొత్తూరు మండల సీనియర్ నాయకుడు పుచ్చ ఈశ్వరరావులను నియమించారు. వీరిని ఎమ్మెల్యే గౌతు శిరీష, టీడీపీ నేతలు అభినందించారు.





## విధేయతకు పట్టం..!!

తెలుగుదేశం పార్టీని అంటిపెట్టుకొని... నేటి తెలుగు యువతకు అనుక్షణం ఆదర్శంగా నిలిచే సీనియర్ తమ్ముళ్లకు పార్టీ పెద్దలు కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పదవులతో గౌరవాన్ని కల్పించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి పార్టీ విధేయతకు, క్రమశిక్షణకు, అంకితభావానికి, అనుక్షణం తెలుగుదేశం పార్టీ జెండాను భుజాలపై మోస్తూ స్వర్గీయ ప్రకాష్ బాబుకు అనుచరునిగా... ప్రస్తుత ఎమ్మెల్యే అశోక్ బాబుకు ఆత్మీయులుగా ఉన్న బార్ల చిన్న బాబుకు కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి దక్కింది. పలాస నియోజకవర్గం మందస మండలం బాలిగం నుంచి భావన దుర్యోధనకు కూడా కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి వరించింది. గడిచిన ఐదేళ్లు వైకాపా అరాచకాలను అడ్డుకొని.. అడుగడుగునా గౌత శిరీషమ్మకు అండగా నిలుస్తూ.. సుదీర్ఘంగా తన రాజకీయ జీవితాన్ని తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతూ మందస మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నుంచి కళింగ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గా నేడు పదోన్నతిని పొందారు. వీళ్ళిద్దరూ తెలుగుదేశం పార్టీకి వినయ విధేయులుగా దాదాపు 30 ఏళ్లకు పైబడి సేవలను అందిస్తున్నారు. వారి సేవలకు ఎన్డీఏ ప్రభుత్వం గుర్తించింది. ఇక కూటమిలో ప్రధాన భాగస్వామ్యమైన జనసేన పార్టీ నుంచి లోళ్ల రాజేష్ ను కూడా కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ గా చోటు కల్పించారు. ప్రస్తుతం ఆయన జనసేన జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ ముగ్గురికి నామినేటెడ్ పదవులు లభించడంతో సామాజిక వర్గ ప్రతినిధులు సంతోషాన్ని వెలిబుచ్చారు.

### కరుడుగట్టిన 'పసుపు' వాది

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కరుడుగట్టిన పసుపు వాదులలో బార్ల చిన్నబాబు ఒకరు. క్రమశిక్షణకు ఆదర్శంగా నిలుస్తూ, పార్టీ క్యాడర్ కు చక్కటి సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేయడంలో ఆయన రాజకీయ వ్యక్తిత్వం నిదర్శనం. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్థానికంగా ఉన్న గ్రామంలోనే ఉంటూ, గత వైకాపా అరాచకాలను ఎదుర్కొని మొన్నటి సార్వత్రిక ఎన్నికలలో బల్లి పుట్టుక గ్రామం నుంచి అశోక్ బాబుకు మెజారిటీ తెప్పించుకున్నారు. 2019 ఎన్నికలలోను బల్లి పుట్టుక గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అశోక్ బాబుకు మెజారిటీ ఇచ్చారు. గత ప్రభుత్వం బార్ల చిన్నబాబుకు ఎన్నో ప్రలోభాలు చేసినప్పటికీ ఆయన లొంగలేదు. చివరికి తితిలి పరిహారాన్ని కూడా ఆయనకు అందకుండా చేశారు. కొబ్బరి బోర్డు నుంచి వచ్చే ఇన్ పుట్స్ ను కూడా రానీయలేదు. అయినా ఆయన ఎక్కడ కలత చెందలేదు. దాదాపు పార్టీ ఆవిర్భావం నుంచి స్వర్గీయ బెందాలం ప్రకాష్ బాబుకు అనుచరునిగా ఉంటూ.. అనంతరం అశోక్ బాబుకు అత్యంత ఆత్మీయునిగా గుర్తింపు పొందారు. ఇప్పటివరకు తగిన గుర్తింపు ఆయనకు పార్టీలో లభించకపోయినా.. ఎంతోమంది సన్నిహితులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, రాజకీయ విమర్శకులు, ఈ విషయమై ఆయనకు ఎగతాళి చేసినా ఏరోజూ' చిన్న' బుచ్చుకోలేదు..! బార్ల చిన్నబాబు క్రమశిక్షణకు ఈ అంశాలే ప్రామాణికం..!! ఆయన స్థానంలో మరో రాజకీయ నేత ఎవరైనా ఉన్నా ఇంత సుదీర్ఘ రాజకీయ జీవితంలో పదవి లేకుండా ఒకే పార్టీలో కొనసాగి ఉండకపోవచ్చు..! తనకు డైరెక్టర్ పదవి లభించడంతో సంతోషాన్ని వెలబుస్తూ తెలుగుదేశం పార్టీ పెద్దలకు, స్థానిక ఎమ్మెల్యే అశోక్ బాబుకు చినబాబు ధన్యవాదాలు తెలిపారు.

### కార్యకర్త నుంచి... డైరెక్టర్ వరకు

ఒక సామాన్య కుటుంబం నుంచి తెలుగుదేశం కార్యకర్తగా రాజకీయ ప్రస్తానాన్ని కొనసాగించిన భావన దుర్యోధన ప్రస్తుత పలాస నియోజకవర్గం మందస మండలం బాలిగం గ్రామం. మందస మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షునిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. గౌతు కుటుంబానికి 24 గంటలు అండగా, తోడుగా ఉంటూ పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేశారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులను స్థానికంగా ఎదుర్కొన్నారు. రాత్రికి రాత్రి ఆయన సొంత గ్రామంలో పార్టీ జెండా స్థూపాన్ని కూల్చివేసి అలజడి సృష్టించారు. ఆయన పైన మానసికంగా ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు. ఏడు కేసులను అక్రమంగా బనాయించారు. అందులో రెండు పోగా ఇంకా ఐదు కేసులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి . వాటన్నిటినీ సమర్థంగా ఎదుర్కొన్న దుర్యోధనకు ఈరోజు కూటమి ప్రభుత్వం గొప్ప గౌరవాన్ని అందించింది. ఆయనకు డైరెక్టర్ పదవి కట్టబెట్టడం పట్ల ఇటు సామాజిక వర్గ ప్రతినిధులు.. అటు తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి..! తనకు ఈ అవకాశం కల్పించిన గౌతు శిరీష కు, మాజీ మంత్రి గౌతు శివాజీ కు దుర్యోధన ధన్యవాదాలు తెలిపారు.

### అవమానాలు ఎదుర్కొన్నా... గుర్తింపు పొందారు

ఈరోజు మధ్యాహ్నం విడుదల చేసిన కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ల జాబితాలో కూటమి ప్రభుత్వంలో ప్రధాన భాగస్వామ్యమైన జనసేన నుంచి లోళ్ల రాజేష్ డైరెక్టర్ గా నియమింపబడ్డారు. ఈయన ప్రస్తుతం జనసేన జిల్లా కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ప్రజారాజ్యం ఏర్పాటు సమయంలో మెగా కుటుంబానికి అత్యంత సన్నిహితుల య్యారు. ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అనంతరం రాజకీయాలకు దూరంగా ఉంటూ వ్యాపార సామాజిక అంశాల పైన ఎక్కువగా దృష్టి పెట్టారు. 2019లో అశోక్ బాబు విజయానికి సహకరించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటికీ, నియోజకవర్గంలో ఆయనకు తగిన ప్రాధాన్యత స్థానికంగా లభించలేదు. ఇటు తెలుగు దేశం పార్టీ కానీ, అటు సొంత పార్టీలో గాని ఆయన కు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వడం లేదు. వాటికి గల కారణాలు అప్రస్తుతం అయినప్పటికీ, జనసేన రాష్ట్ర పార్టీలో ఆయనకు ఉన్న పట్టును రాజేష్ మరోసారి ఈ డైరెక్టర్ పదవి ద్వారా నిరూపించుకున్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పడ్డాక ఒకసారి కూడా ఆయనకు ఏ కార్యక్రమంలోనూ భాగస్వామ్యం చేయలేదు. క్యాడర్ నుంచి అవమానాలను ఎదుర్కొన్నప్పటికి.. పార్టీ పెద్దలు ఆయన వ్యక్తిత్వాన్ని, గతంలో ఆయన పార్టీకి అందించిన సేవలను... ప్రస్తుతం ఇన్ని పరిమాణాలు చోటు చేసుకుంటున్న స్పందించని ఆయన స్ఫూర్తి తత్వానికి బహుమతిగా కార్పొరేషన్ డైరెక్టర్ పదవి లభించింది. ఈ నామినేటెడ్ పదవిని పొందడం ద్వారా తన స్థాయిని రాజేష్ నియోజకవర్గం జనసేనకు చూపించారు..! ప్రత్యేకించి ఆయన అభిమానులు సందడి చేస్తున్నారు. ఈ సందర్భంగా పార్టీ పెద్దలకు లోళ్ల రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## రేపటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

**మందస, నవంబర్ 12(వార్త):** మందసలోని శాఖా గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20వరకు జాతీయగ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయ అధికారిణి జె.విజయలక్ష్మి తెలిపారు. 14న ఉదయం 10 గంటలకు వారోత్సవాలు ప్రారంభమవుతాయని, నెహ్రూ జయంతి వేడుకలు, బాలల దినోత్సవం, అతిథులతో ఉపన్యాసాలు, మిఠాయిల పంపిణీ, 15న పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ సభ్యత్వ నమోదు, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు ఎస్.ఆర్.రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్యను స్మరించుట, 17న కవి సమ్మేళనం, జలాశయాలు-వాటితో ఉపయోగాలపై వ్యాసరచన, మానవ సంబంధాలు-విలువలు అనే అంశంపై డిబేట్ నిర్వహిస్తామన్నారు. 18న నిజ జీవితంలో టెక్నాలజీ ప్రభావం ఎలా చూపుతుంది.. అనే అంశంపై వ్యాసరచన, ఆన్‌లైన్ తరగతులు పిల్లలకు మంచి చేస్తున్నాయా.. చెడు చేస్తున్నాయా.. అంశంపై డిబేట్, 19న ఇందిరాగాంధీ జయంతి, మహిళా దినోత్సవం, ముగ్గుల పోటీలు జరుగుతాయన్నారు. 20న వారోత్సవాల ముగింపు, అతిథులచే బహుమతి ప్రదానోత్సవాలు జరుగుతాయని, ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె కోరారు.

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే..

# కఠినచర్యలు తప్పవు : డీఎస్పీ



**కాశీబుగ్గ, నవంబర్ 12(వార్త):** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాశీబుగ్గ డీఎస్పీ వి.వెంకట అప్పారావు హెచ్చరించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అతివేగంతో వాహనాలు నడిపినా చర్యలు తప్పవన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే వాళ్ల తల్లిదండ్రులపై కేసు పెడతామని స్పష్టం చేశారు. పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. బైక్ దొంగతనాలు, చైన్ స్నాచర్స్‌పై నిఘా ఉంచామని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కేసులు నమోదు చేస్తామన్నారు. బెల్ట్ షాప్స్, ఇసుక అక్రమ రవాణా, సారాపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు.

ట్రాఫిక్‌పై ప్రత్యేకంగా ఎస్పీతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. భూదందా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ఎవరైనా బెదిరింపులకు పాల్పడినట్టు ఫిర్యాదులు అందితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈయనతో పాటు సీఐలు దాడి మోహనరావు, తిరుపతిరావు తదితరులు ఉన్నారు.



## తాగునీటి పైప్ లీక్.. దోమలతో అవస్థలు

**జలుమూరు, నవంబర్ 12(వార్త):** నరసన్నపేటలోని జోగిపేట వద్ద నెల రోజులుగా తాగునీటి పైప్ లీక్ కావడంతో వృథాగా నీరు రోడ్డు మీదకు ప్రవహిస్తోందని స్థానికులు తెలిపారు. ఈ నీటితో మురుగు నీరు కూడా కలిసిపోవడంతో పరిస్థితి మరీ అధ్వానంగా మారిందన్నారు. దోమలు ఎక్కువగా వృద్ధి చెందడంతో స్థానిక వాసులు జ్వరాల పాలవుతున్నారని తెలిపారు. దీనిపై గ్రీవెన్స్ సెల్లో కూడా ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరారు.

## 'రహదారి నిర్మించారు..బెర్ములు మరిచారు'



**జలుమూరు, నవంబర్ 12(వార్త):** నరసన్నపేట ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న నరసన్న చెరువు గట్టుపై పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సిమెంటు రహదారిని ఏడాది కిందట పూర్తి చేశారు. అయితే ఈ రహదారికి సంబంధించి ఇరువైపులా మట్టిని వేయలేదు. దీంతో ఒకేసారి రెండు వాహనాలు వచ్చేటప్పుడు ప్రమాదం జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు కలగజేసుకుని రహదారికి బెర్ములు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

**జలుమూరు, నవంబర్ 12(వార్త):** సారవకోటకి చెందిన తెల్లి వెంకటేశ్ అక్టోబర్ 31నుంచి కనిపించడం లేదని తల్లి చంద్రావతి జలుమూరు పోలీసుస్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. రెండు రోజులుగా జలుమూరు మండలంలోని తిలారు రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఉన్నట్లు సమాచారం వచ్చిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్‌బాబు తెలిపారు.

## అగ్నికుల క్షత్రియ క్పారేషన్ డైరెక్టర్‌గా కుత్తుమ్



కాశీబుగ్గ, నవంబర్ 12(వార్త): పలాస మండలం గురుదాసుపురం గ్రామానికి చెందిన టీడీపీ మండల అధ్యక్షుడు కుత్తుమ్ లక్ష్మణ్‌కుమార్‌ను రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈయన గౌతు శిరీషకు ప్రధాన అనుచరుడిగా ఆమె విజయంలో కీలక పాత్ర పోషించారు. ఆయనకు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## వైన్‌షాప్ అరసాడకు తరలింపు

**వంగర, నవంబర్ 12(వార్త):** మద్దువలస గ్రామంలో ఏర్పాటుచేసిన మద్యం షాపును అరసాడ సమీపానికి తరలించారు. 25 ఏళ్లుగా మద్దువలసలోనే నడుస్తున్న ఈ షాపును ఏ కారణాలతో తరలించారన్నది తెలియరాలేదు.



### వైన్‌షాప్‌ల సిబ్బందికి ..

# ఉద్యోగ భద్రత కల్పించాలి



**జలుమూరు, నవంబర్ 12(వార్త):** ప్రభుత్వ మద్యం షాపుల్లో పనిచేసిన సేల్స్‌మెన్లు, సూపర్‌వైజర్లను విధుల్లోకి తీసుకొని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు కొన్న శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శ్రీకాకుళంలోని ఎన్ఆర్ దాసరి క్రాంతి భవన్‌లో ఆ సంఘ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బకాయిపడిన వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన ప్రభుత్వమద్యం షాపుల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి పలువురిని ఉద్యోగాల్లోకి తీసుకుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మద్యం పాలసీ విధానాన్ని మార్చి వారి కుటుంబాలను వీధిన పడేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారిక్ణి బకాయి పడ్డ జీతాలు, బోనస్‌లు ప్రభుత్వం చెల్లించాలని కోరారు.

అనంతరం శ్రీకాకుళం నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షునిగా బొత్స సంతోష్, కార్యదర్శిగా టి.కిశోర్, ఉపాధ్యక్షులుగా పి.కిరణ్‌కుమార్, టి.రాజా సహాయ కార్యదర్శులుగా కె.శ్రీను, అనిల్, కోశాధికారిగా కె.రామోజీరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు, మద్యం దుకాణాల కార్మికులు పాల్గొన్నారు.

# సంగాంకు పోటెత్తిన భక్తులు



**వంగర, నవంబర్ 12(వార్త):** ఉత్తరాంధ్రలో ప్రసిద్ధ గాంచిన ఆల యాల్లో ఒకటైన సంగాం శ్రీ సంగమే శ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం లో భాగంగా నిత్య పూజలు శివునికి భక్తులు చేపడుతున్నారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి వేగావతి, సువర్ణముఖి, నాగావళి నదులు ప్రదేశంలో స్నానాలు ఆచరించి, స్వామివారి పూజల్లో పాల్గొని ప్రసాదాలను స్వీకరిస్తున్నారు. అర్చ కులు సిద్ధాంతం చిన్నిబాబు, సూరి బాబు, పకీరుస్వామి, విశ్వనాథం, కనక లింగం, గణపతిరావు, శేఖర్‌బాబు, కిన్నెర కాంతం, శ్రీనివాసరావు భక్తులతో పూజలు జరిపిస్తున్నారు. ఆలయ చైర్మన్ బోను ఆనందరావు, ఈవో శ్యామలరావు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## టెక్కలి ఏఎస్ఐ సస్పెన్షన్

**శ్రీకాకుళంక్రైం, నవంబరు 12 (వార్త):** టెక్కలి అర్బన్ ఏఎస్ఐ టి.నర్సింగరావును సస్పెండ్ చేస్తూ ఎస్పీ మహేశ్వరరెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ఓ గ్రానైట్ పరిశ్రమ సూపర్‌వైజర్ నుంచి ఏఎస్ఐ ఇటీవల రూ.5 వేలు లంచం తీసుకున్నాడు. దీనిపై ఎస్పీకి ఫిర్యాదు అందడంతో విచారణకు ఆదేశించారు. లంచం తీసుకున్నట్లు తేలడంతో ఏఎస్ఐను సస్పెండ్ చేశారు.

## ఇసుక రవాణాకు అనుమతివ్వండి

**శ్రీకాకుళంటౌన్,నవంబరు 12 (వార్త):** అధికారికంగా ప్రభుత్వానికి డబ్బులు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని, బిల్లులు ఇచ్చి అధికారిక అనుమతులతోనే ఇసుక రవాణా చేసేందుకు అనుమతించాలని విశాఖపట్నం క్వారీ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరమణ కోరారు సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు వినతిపత్రం అందించారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## కళింగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా దుర్యోధన



**మందస, నవంబర్ 12(వార్త):** కళింగ కార్పొరేషన్ డైరెక్టర్‌గా భావన దుర్యోధన నియమితులయ్యారు. ఈయన మందసకు సమీపంలోని బాలిగాం వాసి. ప్రస్తుతం ఆయన టీడీపీ మండల అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. గత ఎన్నికల ముందు దుర్యోధన రాత్రి, పగలనకా శ్రమించారు. ప్రతీ గ్రామంలో పర్యటించి, సామాన్య కార్యకర్తలకు కూడా మనోధైర్యాన్ని నూరిపోసి, టీడీపీ విజయంలో ఆయన తనదైన పాత్ర పోషించారు. దుర్యోధనకు కళింగ కుల నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, అభిమానులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పదవిని కట్టబెట్టిన సీఎం చంద్రబాబుకు, మంత్రి అచ్చెన్నాయుడుకు, ఎమ్మెల్యే గౌతు శిరీషకు కృతజ్ఞతలు తెలిపారు.

# హామీలు అమలు చేయాలి



**మందస, నవంబర్12(వార్త):** ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయాలని పలాస నియోజకవర్గ రైతాంగ సమస్యల సాధన కమిటీ అధ్యక్షుడు మామిడి మాధవరావు డిమాండ్ చేశారు. హరిపురంలోని మార్పు గ్రంథాలయంలో మంగళవారం ఆ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో చాలా గ్రామాల్లో పంటలు పాడయ్యాయని, గ్రామానికి యూనిట్‌గా తీసుకుని పంట నష్ట పరిహారం రైతులకు అందించాలన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫారసు మేరకు వరికి మద్దతు ధర ప్రకటించి, ఆర్బీకే ద్వారా ప్రభుత్వం రైతులు కళ్లాల్లోనే కొనుగోలు చేయాలన్నారు. పదేళ్లుగా ఇరిగేషను పనులు విస్మరించారని, తక్షణమే పనులు చేపట్టాలని, ఉపాధి హామీ పనులను రైతులకు అనుసంధానము చేయాలని, ఒక ఎకరా సేద్యానికి కూలీలను పనిదినాలు రైతులు అకౌంటులో జమ చేయాలని కోరారు. రైతులకు అపరాల విత్తనాలు 90% సబ్సిడీకి అందించాలన్నారు. ఈ సమస్యలపై పలాస డివిజన్ అధికారికి వారం రోజుల్లో వినతిపత్రం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో బెస్త కామేశ్వరరావు, తామాడ త్రిలోచన, దాసరి శ్రీరాములు, నల్ల హడ్డి, లోకనాథం, కొమర వాసు, లింగరాజు, రాపాక చిన్నారావు, సింహాద్రి, రామారావు, కీలు తవిటయ్య, కొర్ల హేమారావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా



**వంగర, నవంబరు 12(వార్త):** గ్రామాల్లో బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా పెట్టాలని రాజాం రూరల్ సీఐ హెచ్. ఉపేంద్రరావు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఆయన వంగర పోలీసు స్టేషన్‌లో గ్రామ వార్డు సచివాలయాల మహిళా కానిస్టేబుళ్లతో సమావేశం నిర్వహించారు. పలు సూచనలు, సలహాలందించారు. ఏ గ్రామంలో కూడా మద్యం అక్రమ అమ్మకాలు జరగకూడదని స్పష్టం చేశారు. గ్రామాలభివృద్ధి పేరుతో లైసెన్స్ షాపు యజమానులే గ్రామాల్లో వేలం పాటలు పంచాయతీల ద్వారా నిర్వహించడానికి చూస్తారని, అలాంటివి జరగకుండా చూడాలన్నారు. గ్రామాల్లో ఇల్లీగల్ కార్యకలాపాలు వంటివి జరగకుండా అవసరమైన చర్యలకు ఉపక్రమించాలని సూచించారు. మహిళలపై ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, మహిళల సంరక్షణ కోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సైబర్ నేరాలపై కాలేజీలు, స్కూళ్లలో విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్‌సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే, ఓనర్లపై కేసులు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ షేక్ శంకర్, మండలంలోని గ్రామ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**మెళియాపుట్టి, నవంబర్ 12(వార్త):** రోడ్డుప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. గంగరాజుపురం పంచాయతీకి చెందిన సంతోష్ బిస్వాల్(25) మంగళవారం తన గ్రామం నుంచి ట్రాక్టర్‌పై సుందరాడ గ్రామానికి భజనకు వెళ్తున్నాడు.

పెద్ద పద్మాపురంలోని చెరువు వద్ద ట్రాక్టర్‌పై నుంచి జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాయితీపై వేరుశనగ విత్తనాల పంపిణీ




**మెళియాపుట్టి, నవంబర్ 12(వార్త):** వేరుశనగ, మినుము విత్తనాలను పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు లింగాల మధుబాబు రైతులకు రాయితీపైన పంపిణీ చేశారు. వ్యవసాయ అధికారి దానకర్ణుడు నేతృత్వంలో మంగళవారం గొప్పిలి, గోకర్ణపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేరుశనగ పండించే రైతులు విధిగా విత్తనశుద్ధి చేసుకోవాలని, అలా చేస్తే వేరుకుళ్లు తెగులు నుంచి రక్షించుకోవచ్చున్నారు. సింగిల్ సూపర్ ఫాస్పేట్, జిప్సం ఎరువులను తప్పకుండా వాడడంతో అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. మినుము, పెసర పంటల్లో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులతో పాటు రబీ పంటల పైన అవగాహనకల్పించారు. పంటల బీమా ప్రీమియం నేరుగా రైతులు చెల్లించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రవి కుమార్, కూటమి నాయకులు వాసు, గ్రామ వ్యవసాయసహాయకులు పావని, వాసు, రైతులు పాల్గొన్నారు.

**జలుమూరు:** వేరుశనగ విత్తనాలను రాయితీపై రైతులకు అందిస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారి సునీత తెలిపారు. మంగళవారం ఆమె నరసన్నపేట మండలం జమ్ము రైతు సేవా కేంద్రంలో రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జమ్ముకు 65.10 క్వింటాలు, తామరపల్లి రైతుసేవాకేంద్రానికి 65.10 క్వింటాల విత్తనాలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.





## సైబర్ మోసాలపై అప్రమత్తం

**పాతపట్నం, నవంబర్ 12(వార్త):** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పాతపట్నం ఎస్ఐ బి.లావణ్య అన్నారు. పాతపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఆమె సంకల్ప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు సేవించడంతో కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరి పంటలో జాగ్రత్తలు పాటించండి




**జలుమూరు, నవంబర్ 12(వార్త):** కోతకు వచ్చిన వరి పంట విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి రవీంద్రభారతి తెలిపారు. మంగళవారం ఆమె తలతరియా పంచాయతీలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు వస్తున్నాయని, వర్షాలు పడే సూచనలన్నాయని అధికారులు తెలియజేస్తున్నార న్నారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సహకరించండి




**జలుమూరు, నవంబర్ 12(వార్త):** గ్రామాల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపీడీవో మధుసూదనరావు కోరారు. నరసన్నపేటలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు పాత్ర ముఖ్యమన్నారు. సమావేశంలో సిబ్బంది పాల్గొన్నారు.

## నీల్‌మోహన్ మోటార్స్ నేడు ప్రారంభం

**మందస, నవంబర్ 12(వార్త):** మందసలోని కొత్తవీధిలో బుధవారం నీల్ మోహన్ మోటార్స్ షోరూంను ప్రారంభిస్తున్నట్టు ప్రొప్రైటర్ శానాపతి కిషోర్ కుమార్, మేనేజర్ పి.మనోహర్‌ఆచారి చెప్పారు. కాలుష్యరహిత వాహనాలే ధ్యేయంగా షోరూం ప్రారంభిస్తున్నామన్నారు. కొనుగోలుదారులకు ఫైనాన్స్ సదుపాయంతో పాటు పలు ఆఫర్లు అందిస్తున్నామని, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## అధ్వానంగా మరుగుదొడ్లు

**జలుమూరు, నవంబర్ 12(వార్త):** నరసన్నపేటలోని సంత ప్రాంతం వద్ద నిర్మించిన మరుగుదొడ్లు నిర్వహణ మరిచారు. దీంతో బేసిన్లు, తలుపులు శిథిల స్థితికి చేరుకున్నాయి. మరుగుదొడ్లు సౌకర్యం లేక సంతకు వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బీసీ సంక్షేమ శాఖా మంత్రిని కలిసిన ఎంజీఆర్



**పాతపట్నం, నవంబర్ 12(వార్త):** పాతపట్నం నియోజకవర్గంలో ఆర్థికంగా వెనుకబడిన బీసీ సామాజిక వర్గాల సంక్షేమానికి కృషి చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖా మంత్రి శ్రీమతి సంజీవరెడ్డి సవిత పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కోరారు. మంగళవారం ఆమెను కలిసి వినతిపత్రం సమర్పించారు. చేనేతకారులకు అన్ని రకాలుగా ఆర్థిక చేయూతనివ్వాలని విన్నవించారు. అనంతరం స్పీకర్ అధ్యక్షతన, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నూతన ఎమ్మెల్యేలకు ఒక్క రోజు నిర్వహించిన వర్క్ షాప్ లో సహచర ఎమ్మెల్యేలతో పాల్గొన్నారు.

**పోలాకి, నవంబర్ 12(వార్త):** ఉద్యోగైనా, ప్రజా ప్రతినిధి అయినా సేవల తోనే గుర్తింపు కలుగుతుందని ఎంపీపీ ప్రతినిధి ముద్దాడ బైరాగినాయుడు అన్నారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై సచివాలయ స్థాయి అధికారులకు జరిగిన శిక్షణలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామస్థాయిలో అందించిన సేవల ద్వారా సంతృప్తి కలుగుతుందన్నారు. ఒత్తిడిని కూడా సవాల్‌గా స్వీకరించి సేవలందించాలని కోరారు. ఎంపీడీవో గరిమెళ్ల రవికుమార్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందించిన సేవలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామస్థాయిలో సమస్యలు లేకుండా సచివాలయ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.




ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శ్రీని వాసరావు మాట్లాడుతూ గ్రామస్థాయి లోని మంచినీటి బావులను పరిశుభ్రం గా ఉంచేటట్లు, ప్రతిరోజూ నీటిని పరీక్షించాలన్నారు. వనిత మండలం నుంచి పిన్నింటిపేట వరకు తాగునీటి సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. సచివాలయాల్లో ప్రతిరోజూ నీటి పరీక్షలు చేయాలని చెప్పారు. ఏపీఎం రాజారావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలలో మహిళలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఏపీవో రమణారావు మాట్లాడుతూ 3000 మందికి 100 రోజులు పూర్తి పని కల్పించినట్లు చెప్పారు.

కార్యక్రమంలో ఏవో, సూర్య ప్రకాష్, పీఆర్ ఏఈ మోహనరావు, ఈవోపీఆర్‌డీ పద్మావతి, పంచాయతీ కార్యదర్శులు సీహెచ్ రమేష్, పి.ముకుందరావు బి.ఆదిత్య పాల్గొన్నారు.



**జలుమూరు, నవంబర్ 12(వార్త):** పంచాయతీలలో ఆదాయ వనరులు పెంచుకోవడానికి కృషి చేయవలసిన అవసరం ఉందని ఎంపీడీవో బొడ్డేపల్లి మధుసూదనరావు, ఈవోపీఆర్డీ రేణుక తెలిపారు. మంగళవారం నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ సహాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీలకు వివిధ పనుల ద్వారా ఆదాయం వస్తోందని వివరించారు. దీనిపై దృష్టి సారించాలని వారు పేర్కొన్నారు.

# గ్రామాభివృద్ధిలో భాగస్వాములవ్వండి

**జలుమూరు, నవంబర్ 12(వార్త):** ప్రజా ప్రతినిధులు, అధికారులు కలసి పంచాయతీకి వచ్చిన నిధులు సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధికి బాటలు వేయాలని జలుమూరు మండల పరిషత్ అధ్యక్షుడు వాన గోపి పిలుపునిచ్చారు.

మంగళవారం మండ ల పరిషత్ కార్యాలయంలో నిర్వ హించిన పంచాయతీ ప్లానింగ్ కమిటీ శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీవో అప్పలనాయుడు, ఏవో, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లు, సీఎఫ్‌లు పాల్గొన్నారు.




వంగర, నవంబర్ 12(వార్త): గ్రామాల్లో అభివృద్ధికి సంబంధించిన అవసరాలను గుర్తించి, ప్రణాళికలు రూపొందించుకోవాలని పంచాయతీ విస్తరణాధికారి కెల్ల రామారావు, ఎంపీడీవో లోపింటి త్రినాథరావు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో అందుబాటులో ఉన్న వనరులతో పారదర్శకంగా పనులు చేపట్టాలన్నారు. ప్రజావసరాలైన నీటి సరఫరా, పారిశుధ్యం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వీధి దీపాలు ఆరోగ్యం, విద్య, పోషకాహారం మొదలైన కీలకమైన సేవలను అందించడం గ్రామ పంచాయతీ ప్రధాన విధి అన్నారు.

కార్యక్రమంలో ఏపీవో సత్య వతి, ఏపీఎం మంగమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వీవోలు పాల్గొన్నారు.





మందస, నవంబర్ 12(వార్త): గ్రామాల అభివృద్ధికి అవ సరమయ్యే పనులను గుర్తించాలని ఎంపీడీవో పైల సూర్య నారాయణరెడ్డి కోరారు. స్థానిక మండలపరిషత్ కార్యాల యంలోని సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి సంబంధించిన అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రజల భాగ స్వామ్యంతో అందుబాటులో ఉన్న వనరులతో ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ప్రజా అవసరాలైన నీటి సరఫరా పారిశుధ్యం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వీధి దీపాలు ఆరోగ్యం, విద్య, పోషకాహారం మొదలైన కీలకమైన ప్రజా సేవలను అందించడం గ్రామపంచాయతీ ప్రధాన విధిగా పేర్కొన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధిలో మండల పరిషత్ అభివృద్ధిలో ప్రణాళికలు చాలా ముఖ్య భూమిక పోషిస్తుంటాయన్నారు. వీటిని తయారు చేసేటప్పుడు తప్పనిసరిగా గ్రామసభల ఆమోదం తప్పనిసరిగా పొంది ఆయా పనులను అభివృద్ధి ప్రణాళికలో తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో బూరగాన ఋషేశ్వరరావు పాల్గొన్నారు.

# భక్తి,శ్రద్ధలతో కార్తీక ఏకాదశి వేడుకలు





**మందస,నవంబర్12(వార్త):** కార్తీక ఏకాదశిని భక్తులు మంగళవారం భక్తి, శ్రద్ధలతో జరిపారు. వేకువజాము నుంచే ఆలయాలకు భక్తులు తరలి వెళ్లారు. గ్రామాల్లో భజనలు, ఏకహోమం, సంకీర్తనలతో ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది. పితాతొళి ఏకహోమ మహోత్సవం వైభవంగా జరిగింది. సుమారు 10వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. హరిపురంలోని విష్ణుమందిరంలో శ్రీవెంకటేశ్వర భజన బృందం ఆధ్వర్యంలో భజన నిర్వహించారు. బాలిగాంలో కార్తీక ఏకాదశి మహోత్సవాన్ని కొనసాగించారు. శ్రీవాసుదేవస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆలయ ప్రధాన అర్చకులు గోపినంబాళ్ల దాసు కూర్మాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం నాలుగు గంటలకే స్వామివారిని తిరు వీధుల ప్రదక్షణకావించి, ఉత్తర ద్వారం నుంచి తీసుకెళ్లి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతిచ్చారు. అర్చకులు సచ్చిదానందపాడి, సంతోష్పాండే పాల్గొన్నారు.







## అప్రమత్తతతోనే నేరాల అదుపు

**పోలాకి, నవంబర్ 12(వార్త):** నేరాలు– ఘోరాలను అప్రమత్తతతోనే అదుపు చేసుకోవచ్చని పోలాకి సబ్ ఇన్‌స్పెక్టర్ రంజిత్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన సాయంత్రం బెలమర జంక్షన్‌లో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్ వినియోగంతో కలిగే నష్టాలను వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

## మాజీ మంత్రి శివాజీని కలిసిన డీఎస్పీ

**కాశీబుగ్గ, నవంబర్ 12(వార్త):** మాజీ మంత్రి గౌతు శివాజీని ఆయన స్వగృహంలో మంగళవారం పలాస డీఎస్పీ వి.వెంకటప్పారావు కలిశారు. క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేసి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయనకు శివాజీ సూచించారు. టీడీపీ సీనియర్ నాయకులు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పీరుకట్ల విఠల్ పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

## హెూంగార్డు కుటుంబానికి ఆర్థిక చేయూత



**శ్రీకాకుళం క్రైం నవంబర్ 12(వార్త):** ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు పాలక సెంబుడు కుటుంబానికి ఆర్థిక చేయూతగా నగదు చెక్కును ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి మంగళవారం అందజేశారు. హెూంగార్డు సెంబుడు సతీమణి సోములమ్మకు సహచర హెూంగార్డు ఉద్యోగులు అందరు కలిసి ఆర్థిక సహాయంగా స్వతహాగా ఇచ్చిన సుమారు 4.06 లక్షల నగదు చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డు సెంబుడు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ శేషాద్రి, ఏవో సీహెచ్ గోపినాథ్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు హరినాథ్, రవి, హెూంగార్డు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ పనుల్లో నిర్లక్ష్యం వద్దు

*** ఆపార్ ప్రక్రియను వేగవంతం చేయాలి * భూసేకరణ వేగవంతం చేయండి * జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, నవంబర్ 12 (వార్త):** పల్లె పండుగ వారోత్సవాలలో శంకుస్థాపన చేసిన సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పంచాయతీ రాజ్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌తో కలసి జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు జిల్లాలో గత నెలలో శంకుస్థాపన చేసిన నిర్మాణ పనుల ప్రగతి లో నిర్లక్ష్యం వహించిన పలువురిపై క్రమ శిక్షణా చర్య తీసుకుంటున్నామన్నారు. ఇంకా ఏఈలపై చర్యలు తీసుకునే పరిస్థితికి రాకుండా మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. సిమెంట్ రోడ్ల నాణ్యత కాల పరిమితి 30 సంవత్సరాల ఉంటుందని నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేపట్టాలని తెలిపారు. ఏజెన్సీలు, సిమెంటు, ఇసుక ఇతర మెటీరియల్ ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే ఆ నిధులను అవసరమైన వేరే ప్రాంతానికి కేటాయిస్తామని అన్నారు. ఆపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిష్ట్రీ) జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని, తాహశీల్దార్లు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంఇఒలు ప్రత్యేక దృష్టిపెట్టి త్వరగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పుట్టినతేదీ ధ్రువపత్రాలు లేకపోవడం వల్లే అపార్ ఆలస్యం అవుతోందని, అలాంటి వారి చేత వెంటనే సచివాలయాల్లో సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేయించాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి బర్త్ సర్టిఫికెట్లను వెంటనే మంజూరు చేయాలని, జిల్లాలో 70 వేల మందికి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలు అందజేయాల్సి ఉందని, 10 రోజుల్లో అలాంటి వారికి వాటిని అందజేయాలని ఆదేశించారు. సూర్య ఘర్ పథకానికి వచ్చే వారం నాటికి 2000 గృహాలను గుర్తించాలని ఆదేశించారు. కోర్టు కేసులు అధికారుల వైపు నుంచి పెండింగ్లో ఉండరాదని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో సురక్షిత మంచినీటి సదుపాయం కల్పించాలని, జిల్లా వ్యాప్తంగా దోమల వ్యాప్తిని అరికట్టేందుకు డీపీవో, మున్సిపల్ కమిషనర్లు కార్యాచరణ రూపొందించాలని, జిల్లా మలేరియా అధికారి తీసుకుంటున్న చర్యలపై అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణ ప్రగతి, సాగునీటి సంఘాల ఓటర్ల జాబితా తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి, జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య, ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ, జల వనరుల శాఖ ఎస్ఈ పి. సుధాకర్, సిపిఓ ప్రసన్నలక్ష్మి, డిఆర్డిఏ పీడీ కిరణ్ కుమార్, డిఎంహెచ్ఓ బి.మీనాక్షీ పలువురు అధికారులు హాజరయ్యారు.

### మార్చి నెలాఖరులోగా పనులు పూర్తికావాలి

ఆర్వోబీకి సంబంధించిన భూసేకరణ పూర్తి చేసి మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరెట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్‌తో కలసి సంబంధిత అధికారులతో భూసేకరణ పై సమావేశ నిర్వహించారు. జమ్మూ నుండి పాతపట్నం ఎన్ హెచ్ 326 రోడ్డు బైపాసు పనులకు సంబంధించి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో ఆరా తీయగా వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్‌కి సంబంధించి ఎటువంటి సమస్యలు లేవని మార్కెటింగ్ అధికారులు తెలిపారు. ట్రాన్స్ కో సంబంధించిన డబ్బులు ఇవ్వవలసి ఉందన్నారు. పలాస ఆర్ఓబికి సంబంధించి కొన్ని సమస్యలు ఉన్నాయని రైల్వే అధికారులు తెలుగా సంబంధిత ఆర్‌డిఓ మాట్లాడుతూ ఆర్ఓబికి సంబంధించి పనులు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సమీక్షా సమావేశానికి రెవిన్యూ డివిజన్ అధికారి సాయి ప్రత్యూష,ఎస్.ఈ ట్రాన్స్ కో కృష్ణమూర్తి, ఆర్ అండ్ బి ఎస్ ఇ జాన్ సుధాకర్, ఎస్డిసి యూనిట్ -4 లావణ్య, మార్కెటింగ్ ఎ డి బి రవికుమార్, పలాస రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ లో హాజరయ్యారు.

### సహకార వారోత్సవాలు పోస్టర్ విడుదల

అఖిల భారత సహకార వారోత్సవాలు పోస్టర్‌ను శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్‌తో కలసి మంగళవారం జిల్లా కలెక్టర్ గారి చాంబర్లో పోస్టర్ విడుదల చేశారు. 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు, నవంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు సంబంధిత అధికారులు జిల్లా సహకార అధికారి బి.నగేష్, డిసిసిబి సీఈఓ వరప్రసాద్ వివరించారు.

## వైభవంగా ఆదిత్యుని కల్యాణం



**అరసవల్లి, నవంబర్ 12(వార్త):** కార్తీక శుద్ధ ఏకాదశి పురస్కరించుకొని సూర్యనారాయణ స్వామికి వైభవంగా కళ్యాణం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకర శర్మ ఆధ్వర్యంలో మంగళవారం అర్చకులు విశేష పూజలు చేశారు. అలాగే ఈనెల 13న ఇంద్రపుష్కరిణిలో తెప్పోత్సవం నిర్వహించారు. దీంతో మంగళవారం ఇంద్రపుష్కరిణిలో తెప్పోత్సవానికి సంబంధించి హంసవాహనాన్ని ట్రయిల్ రన్ నిర్వహించారు. ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ మాట్లాడుతూ తెప్పోత్సవానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మత్స్యశాఖ అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు బీమా కల్పించిన వ్యక్తులకు మాత్రమే తెప్పలోకి అనుమతిస్తామన్నారు. స్వామి వారికి బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకూ స్వర్ణలంకరణ చేపడతామని, భక్తులకు మొబైల్ ఫోన్స్, కెమెరాలు అనుమతించబడవని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హంస వాహనం ట్రయల్ రన్‌లో అగ్నిమాపక శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, మత్స్య శాఖ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



## వయో వృద్ధుల పోషణ సంరక్షణ చట్టంపై నేడు సదస్సు

**శ్రీకాకుళం టౌన్, నవంబర్ 12(వార్త):** భారత ప్రభుత్వం వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తీసుకువచ్చిన వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007పై శ్రీకాకుళం జిల్లా న్యాయస్థానం ఆవరణలో బుధవారం ఉదయం పదిన్నర గంటలకు ప్రారంభమవుతుందని శ్రీకాకుళం జిల్లా విభిన్న ప్రతిభావంతుల హిజ్రాలు, వయో వృద్ధుల సంరక్షణ శాఖ సహాయ సంచాలకులు కె.కవిత ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న వయో వృద్ధులు, పిల్లల నిర్లక్ష్యానికి గురైన తల్లిదండ్రులు ఈ సదస్సుకు హాజరు కావాలన్నారు.

# దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

*** కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**
*** యువజన్ ఉత్సవ్-2024 ప్రారంభం**




**ఎచ్చెర్ల, నవంబర్12(వార్త):** యువత స్ఫూర్తిదాయకమైన వినూత్న ఆలోచనల కలిగి దేశ అభివృద్ధిలోను, జాతి సమైక్యతలోనూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. జిల్లా నెహ్రూ యువ కేంద్రం, డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయంతో కలిసి మంగళవారం కేంపస్‌లో నిర్వహించిన జిల్లా యువజన ఉత్సవ్-2024ను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లక్ష్యమైన వికసిత్ భారత్-2047లో యువతతో పాటు అన్నివర్గాలు చురుకుగా పాల్గొని దేశ విశిష్టతను పెంచాలన్నారు. కళాశాలలు, విశ్వవిద్యాలయం విద్యార్థులు సరికొత్త ఆలోచనలు, ప్రయోజిత ప్రాజెక్టులతో ముందుకొచ్చినట్లయితే ఆర్థిక పరమైన సహాయం చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా వుందని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన డా. బిఆర్ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని మాట్లాడుతూ డిజిటల్ మార్గాలు ద్వారా దేశ సుస్థిర ప్రగతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. స్వామి వివేకనందా వంటి మహనీయులు అందించిన స్ఫూర్తితో జాతి పున:నిర్మాణంలోనూ, దేశ బలోపేతంలోనూ విద్యార్థులు చురుకుగా పాల్గొనాలన్నారు. జిల్లా యువజన అధికారి కె. వెంకట ఉజ్వల్ మాట్లాడుతూ యువతీ, యువకుల్లో అంతర్లీనంగా ఉన్న విద్యా, సాంస్కృతిక నైపుణ్యతలను ప్రోత్సహించేందుకు, జాతీయ స్థాయిలో జిల్లా ప్రతిభను, విశిష్టతను చాటిచెప్పేందుకు ఈ ఉత్సవ్ దోహదపడు తుందన్నారు. ఎన్ఈఆర్ విద్యాసంస్థల డైరక్టర్ ఎన్.తేజబాబు, కార్యక్రమ సమన్వయకర్త, వర్శిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. అనురాధ తదితరులు మాట్లాడారు. యూనివర్శిటీ రెక్టార్ ఆచార్య బి. అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి. సుజాత సెట్‌శ్రీ సిఈఓ బి.వి. ప్రసాదరావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎన్. నారాయణ రావు, జిల్లా సమాచార, ప్రజా సంబంధాల అధికారి కె.చెన్నకేశవరావు, జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ పి.జగన్మోహనరావు, బెజ్జిపురం యూత్ క్లబ్ వ్యవస్థాపకులు ఎం.ప్రసాదరావు, వర్శిటీ కళాశాలల ప్రిన్సిపాళ్లు డా.ఎస్. ఉదయాభాస్కర్, డా.సిహెచ్. రాజశేఖరరావు, ఆచార్య చిన్నం నాయుడు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. డి. వనజ తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డుల సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే



**శ్రీకాకుళం క్రైం నవంబర్ 12(వార్త):** హెూంగార్డుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా మంగళవారం శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి హెూంగార్డ్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో జిల్లాలో పలువురు హెూంగార్డులు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి హాజరై వారి వ్యక్తిగత, కుటుంబ పరమైన, ఉద్యోగ రీత్యా సమస్యలు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, పోలీస్ సిబ్బందితో పాటు సమానంగా విధులు నిర్వహిస్తున్న హెూంగార్డుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. హెూంగార్డుల సాధక బాధలు తెలుసుకోవడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు.

## క్రీడలతోపాటు చదువుల్లో రాణించాలి

### ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి

**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 12 (వార్త):** క్రీడలతోపాటు చదువుల్లో కూడా రాణించాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో జరిగే క్రీడల్లో రాణించి జిల్లాకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి అన్నారు. ఈనెల 8 నుంచి నుంచి మూడు రోజులు నంద్యాలలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(శాప్), బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలో శ్రీకాకుళం జిల్లా గర్ల్స్ విభాగంలో తృతీయ స్థానాన్ని గెలుపొందారు. ఈ మేరకు గెలుపొందిన క్రీడాకారులు మంగళవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని కలిశారు. జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు (హెూంగార్డ్ రాజేశ్వరరావు కుమార్తె) ఎస్.నందిని, ఎం. గాయత్రీ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో డీఎస్పీ శేషాద్రి, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఫిజికల్ డైరెక్టర్ మధు, తదితరులు పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546